# ఆదర్శజీవి

శ్రీ॥ శ్రీ॥ యం. యల్. యన్. శర్మ

మనుష్యులందరికీ ఆత్మాభిమానం, ఆత్మగౌరవం ఉంటాయి. కాని వాటిని కాపాడుకోవటంలో ధనం అధికారం, దర్పం ఒక్కొక్కసారి పనికిరాకపోతాయి. దానికి కారణం ఒక్కటే, దైవబలం లేకపోవటమె. స్వయంకృషి పట్టుదల మనో నిగ్రహం వివేకాన్ని విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి. విద్యావంతులై విజ్ఞానాన్ని కోల్పోయి సంచరించే మానవులు కొందరు. చదువు లేకపోయిన సంస్కారవంతులై సంఘంలో గౌరవంగా బ్రతికే మనుష్యులు కొందరు ఈ రకరకములైన తారతమ్యములతో నిండి ఉందీసంఘం. తన ఆశయాలకు సంఘంలోని పరిస్థితులకు విభిన్నత ఏర్పడినప్పుడు ఏ విధంగా నడుచుకోవాలి అనే సమస్యను చక్కగా పరిష్కరించాడు శేఖర్

ఆంధ్రదేశానికి నడిబొడ్డు విజయవాడ. దిన దిన ప్రవర్ధమానంగా పెరిగి యీనాడు ఒక మహానగరమైంది. రకరకములైన వ్యాపార సంస్థలు వివిధములైన కార్యాలయాలు, అనేక విద్యా సంస్థలతోకూడి శోభాయమానంగా ఉంటుంది. ఆ మహాపట్టణానికి ప్రాధాన్యత తెచ్చేవి జలజలపారే కృష్ణానది అందమైన రైల్వేస్టేషను, అసాధారణ మహిమగల దుర్గాలయం. సాధారణంగా సాయంకాల సమయంలో విజయవాడ నివాసులందరికి ఆనందాన్ని అందించేవి ప్రశాంతమైన కృష్ణాసైకత శ్రేణులు హడావుడిగా మేఘ గర్జనలతోకూడిన రైల్వేస్టేషను.

అప్పుడే కాలేజీనుంచి వచ్చిన శేఖర్ తన రూములో పడివున్న కవరును అందుకొన్నాడు. వ్రాలిమాత్రం చాల క్రొత్తగా ఉంది. కవరు తనది కాదేమోనని అడ్రసువంక పరీక్షగా చూచాడు. "చిరంజీవి ఆర్. శేఖర్. లెక్చరరు గోపాలరెడ్డి రోడ్ విజయవాడ-2" అని వ్రాసి వుంది. ఆ వీధి చివరగానె యమ్. శేఖర్ అనె కాలేజీ విద్యార్థి ఒకతను ఉన్నాడు. అప్పుడప్పుడు పోస్టుమాన్ పొరపాటువల్ల అతని వుత్తరాలు యితనికి యితని ఉత్తరాలు అతనికి యిస్తుంటాడు. కాని అడ్రసుచూచిన తరువాత ఉత్తరం చదివిన తర్వాత, అది తనదేనని రూఢిగా తెలిసుకొన్నా విషయాలుమాత్రం ఆశ్చర్యంగా కనుపించాయి.

చి॥ శేఖరుకు ఆశీస్సులు

నువ్వు వృద్ధిలోకివచ్చి, ఉద్యోగస్థుడవై విజయవాడలో వుంటున్నావని తెలిసి ఈ వుత్తరం వ్రాస్తున్నా. మీ నాన్న లేకపోయినా మీ అమ్మ కష్టపడి చదువుచెప్పించి నందుకు ఆమె ఆశయాన్ని నెరవేర్చగల కుమారుడివయ్యావు. ఉత్తరం చూచిన వెంటనె ఒక వారం రోజులు సెలవుపెట్టి యిక్కడికి రావలెను. విషయాలన్ని మాట్లాడుకొందాం. మీ అత్తయ్యకూడ నిన్ను చూడాలంటోంది.

తహాసిల్ దార్<br>గాంధీనగరం<br>కాకినాడ

ఇట్లు<br>డి. రామారావు

ఈ తాసిల్దారు రామారావుగారెవరు? తనకు అటువంటి మామయ్య ఉన్నట్లు గుర్తు లేదు. పైగా తనతో మాట్లాడవలసిన విషయాలు ఏమున్నాయి. వ్యవధి లేకుండా అర్జంటుగా రమ్మన్నాడు. యింతకాలంనుండి పలుకని ఈయన వ్రాసిన ఉత్తరానికి అంతరార్థమేమిటో బోధపడక తికమక పడుతూ, కాలేజీనుంచి వచ్చిన బట్టలైనా మార్చకుండా పరుపుమీద కూలబడ్డాడు శేఖర్. యింతలో అటు చూచేసరికి తలుపు ప్రక్కగా యింకా రెండు కవర్లు కనబడ్డాయి. ఒకటి తన తల్లి వ్రాసింది. రెండోది 'శశి' వ్రాసింది. మొదటి కవరు చించి చదివాడు. తల్లి ఆశీర్వదిస్తూ ఉత్తరం ప్రారంభించి తన పుత్రాభివృద్ధికై భగవంతుని దీర్ఘాయువు ప్రసాదించమని ధ్యానించుచూ ఆమె వృద్ధాప్యం సంగతి తండ్రిలేని కొరత యితర సహాయములేక తాను బాధపడుచున్న సంగతులు విశదపరచి, తనకు సంబంధములు వచ్చుచున్నవని వాటిని చూచుకొంటానికి సెలవు పెట్టి రావలెనని వ్రాసింది. మూడో ఉత్తరంకూడ ప్రారంభించి పూర్తి చేశాడు. ఒకసారి స్మృతిపథంలో గతం తళుక్కున మెరిసింది.

అవి విశాఖ పట్టణంలో యం. యస్. సి. చదివే రోజులు. సముద్రానికి దగ్గర ఉండటంవల్ల, ఎత్తైన కొండలమీద విశ్వవిద్యాలయ భవనాలు నిర్మించటంవల్లను, ఆంధ్రదేశానికి మొదటి స్థాపింపబడిన విశ్వవిద్యాలయం కావటంవల్ల ఎక్కువమంది ఆంధ్రులు విశాఖ పట్టణంలోనే చదువుతారు. అంతేకాక సైన్సు

సబ్జక్టులలో ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ఎక్కువ ప్రాశస్త్యం ఉంది. ఆ కారణంవల్లనే తనూ విశాఖపట్టణంలో చదివాడు. యం.యస్ సి ఫైనల్ చదువుతున్న తను ఆత్మ విశ్వాసంతో అచంచల దీక్షతో యూనివర్శిటీ ఫస్టు సంపాదించాలని కృషి చేస్తున్నాడు. స్వతహాగా తెలివి గలవాడు. బి. యస్. సి. డిస్టింక్షనుతో ప్యాసయి బంగారు పతకాలనుకూడ బహుమతి పొందాడు. తండ్రి లేకపోయిన తనను ప్రయోజకునిగా చేయాలని తలంచిన తన తల్లి ఉన్నకొద్ది ఆస్తిని అమ్మి చదువు చెప్పించింది. ఆ కారణంగా విశాఖపట్టణంలో చదివే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వంకూడ స్కాలర్ షిప్పు మంజూరు చేసింది. కాలేజిలోని విద్యార్థులందరకు తను తెలివిగలవాడని విశ్వాసం. ప్రొఫెసర్లందరికి తను తప్పక ఫస్టువస్తాడని నమ్మకం.

ఒకనాడు అనుకోకుండ కెమిస్ట్రి లేబ్‌కు వెళ్లాడు. అక్కడె కొందరు ఆనర్సు చదువుతున్న ఆడపిల్లలు ప్రయోగాలు చేస్తున్నారు. తను వెళ్లటంతోనె అక్కడవున్న ప్రొఫెసరుగారు ఆప్యాయంగా పలకరించటం, తన యోగక్షేమాలడగటం, అక్కడవున్న వాళ్లందరికి ఆశ్చర్యం కలిగించింది. ఆయనే తనను వారికి పరిచయం చేశారు. వారందరిలో హాలుకు చివరగా ఉన్న ఒక అమ్మాయి తనవంక నిశితంగా చూసింది. అప్రయత్నంగా తలెత్తే సరికి ఆమె చిన్నగా తలదించుకొంది. నీలిరంగు షిఫాన్ సిల్కు చీర, దానిపై వేసికొన్న రోజారంగు సిల్కు జాకెట్టు ఆమె అందానికి మెరుగులు దిద్దాయి. కోటేరులాంటి ముక్కు, అందమైన సోగకన్నులు బంగారానికి సరితూగే శరీరచ్ఛాయ, చిరునవ్వు చిందించే మోముగల ఆమె సహజ సౌందర్యానికి అలంకారాలు ఆభరణాలు అనవసరమనిపించాయి. తరువాత తన రూముకు వచ్చినప్పటినుండి ఒక వింత వుత్సాహం వెనువెంటనే విషాదం వచ్చాయి. వెంటనే షేక్సుపియరు మహాకవి జ్ఞప్తికి వచ్చాడు. బహుశా భావిజీవిత ప్రతిబింబం ఈ సంఘటనేమో యనుపించింది.

కొందరు యితరుల తెలివితేటల్ని చూచి అసూయ పడతారు. విచారిస్తారు. మరి కొందరు సంతోషించి స్వాగతం చెప్తారు. ఆకోవకు చెందినదే శశిరేఖ. ఆమెకూడ స్వతహాగ తెలివిగలది. బంగారు పతకాలను బహుమతిపొందకపోయినా యింటర్ ప్రథమ శ్రేణిలో ప్యాసయి ఆనర్సులో చేరింది. ఆమె ఆనర్సు రెండవ సంవత్సరం చదువుతోంది. యిదివరకొకసారి శేఖర్ విజ్ఞతను గురించి ప్రొఫెసరుగారు చెప్పుతూ వుండగావిన్న శశిరేఖ ఒకసారి అతనిని చూడాలనుకొంది. కాని అనుకోకుండా ఆ సమయంలో చూచి సంతోషించింది. తరువాత శేఖర్‌తో పరిచయం చేసుకోటానికి ప్రయత్నించింది. అంతర్ కళాశాల వక్తృత్వ పోటీలు ఆ నెలలోనె జరిగాయి. అన్ని కళాశాలలనుండి విద్యార్థులు పాల్గొన్నారు. యూనివర్శిటీ కాలేజికె ప్రథమ బహుమానం, అందులోను అది శేఖరుకు రావటం విశ్వవిద్యాలయంలోవున్న వారందరికి సంతోషాన్ని కల్గించింది. అందరు శేఖర్‌ను అభినందించారు. చిట్ట చివరగా అభినందించినవ్యక్తి శశిరేఖ. ఆమెను ఆమే పరిచయం చేసుకుంది. అనుకోకుండా జరిగిన ఈ రెండో సంఘటనతో తనలో ఉత్సాహం, విషాదంకూడ రెండింతలైనాయి. ఆనాడు ఏర్పడిన విరుద్ధ భావాలకు విశేషం, ఈనాడు తెలుస్తోంది. మరొకవారం రోజులకు జరిగిన కెమిస్ట్రి అసోసియేషను మీటింగులోకూడ తను సబ్జక్టుమీద చక్కగా మాట్లాడాడు. శశి మరొకసారి అభినందించక ఉండలేకపోయింది. వచ్చే ఆదివారం తన యింటికి ఒకసారి రావలెనని ఆహ్వానించింది. శశిని గురించి తనకు ఎటువంటి అభిప్రాయములేదు... కాని ఆమెను చూచినప్పుడు ఉత్సాహం, విషాదంమాత్రం వస్తాయి. ఏమైనా శశికూడ అందమైనది. తెలివైనది. తనని ఆహ్వానించింది. కనుక చదువు సంస్కారమున్న తను దానిని అందుకోవాలనుకొన్నాడు.

ఆ ఆదివారం రానే వచ్చింది. సాయంత్రం నాలుగు గంటలకు శశి ఆహ్వానం గుర్తుకొచ్చింది. వెంటనె లేచి, స్నానంచేసి హానావా వైట్ పేంటు, యింగ్లీషు ట్వీల్లు వైట్ షర్టు టక్ చేసికొని, కాలికి బాటా ఫుల్ బూట్ వేసికొని హాస్టలు గది వదలి, సిటీబస్సు యెక్కి న్యూ కొచ్చిన్ కేఫ్ దగ్గరకు వచ్చాడు.

అక్కడ కాఫీ త్రాగి, శశి యిచ్చిన అడ్రెసు సహాయంతో ఆమె యిల్లు తేలికగానె గుర్తుపట్టాడు. యింటికి చుట్టు కాంపౌండువాలు వాలుకు 20 గజాల దూరంలో ఒక చక్కని సింపుల్‌గా ఉన్న డాబా. డాబావరకు, 2 గజాల వెడల్పుగల బాట, ఆ బాటకు ఇరు ప్రక్కల చక్కని పూలచెట్లు, ఆ యింటి అందాన్ని దాని యజమానుల ఐశ్వర్యాన్ని చాటుతున్నాయి. తను గేటుదగ్గరకు వెళ్ళే సరికి తన కోసమే ఎదురు చూస్తున్నట్లు నిలబడ్డారు యిద్దరు యువతులు. అందులో ఒకామె శశి యని తేలిగ్గా పోల్చుకొన్నాడు. రెండవ యువతి ఎవరా యని ఆలోచిస్తుండగా హల్లో శేఖర్ యని పిల్చిన మధుర కంఠం వినబడటంతో తను యీలోకంలో పడ్డాడు. వెంటనె తనుకూడ ఆమె వెంట లోపలికి వెళ్ళాడు. హాలు ప్రక్కగా ఉన్న గదిలో ఒక సోఫాపై తనను కూర్చోమని యింకో సోఫాపై తాను కూర్చొంది. యిప్పుడేవస్తానుండు శేఖర్ అంటూ లోపలికపోయి ఒక ట్రేలో పలహారం, ఒక కప్పుతో కాఫీ తెచ్చి తన ముందుంచి, అప్పుడె కాఫీ త్రాగివచ్చానని చెప్పినా వినకుండ బలవంతంచేసి కాఫీ త్రాగించింది. ఇంతలో అక్కడకువచ్చిన సుమారు 50 సంవత్సరాల వయస్సుగల ఆయనను ఆమె తండ్రిగా పరిచయం చేసింది. తనను కళాశాల ఉత్తమ విద్యార్థియని వక్తయని, అద్భుతమైన మేధాశక్తి కలవాడని, ఆయనకు పరిచయం చేసింది. ఆయనకూడ ఆ ప్రక్కనేవున్న సోఫాలో కూర్చొని, తన ఊరు, పేరు, మంచి చెడ్డలు అడిగి తెలుసుకొన్నాడు. వాళ్లు మాట్లాడుకొంటుండగా ఒక యువతి ఆ గదిలోకి ప్రవేశించింది. ఆమె తెల్లరంగు కాశ్మీర్ సిల్కు చీర, గంధంరంగు సిల్కుజాకెట్టు తొడిగి చూడముచ్చటగా కన్పించింది. చేపకన్నుల్లాంటి ఆమె కన్నుల్లోని ఆర్ద్రత, ప్రశాంతమైన చిరునవ్వు చిందించే ఆమె మోము పచ్చని నిమ్మపండువంటి శరీరకాంతి, చక్కని పిరుదులు యౌవ్వనంతో దోబూచులాడె ఉన్నతమైన వక్షోజాలు, అంతపొడుగు, పొట్టిగాక, సామాన్యమైన ఎత్తరి గల ఆమె సహజరూపం, ధరించిన దుస్తులతో మరింత

(తరువయి 21 వ పేజి)

# ఆదర్శజీవి

(8 వ పేజి తరువాయి)

మిన్నగా కన్పించి తనమనస్సును కలచివేచింది. ఆ యువతి తన అక్కయని పేరు 'ఉష' అని పరిచయంచేసి తననుగూడ ఆమెకు పరిచయం చేసింది. యిద్దరూ ఒకరికొకరు నమస్కారం చేసుకొంటూ గలగల నవ్వారు. ఒకరి హృదయంపై మరొకరు చెరగని ముద్ర వేసుకొన్నారు. ప్రేమ సందేశాలను కళ్లతో అందించుకొన్నారేమో!

తన మాటలలోని సౌమ్యత, వినయ విధేయతలను చూచి, శశి తల్లి దండ్రులు అప్పుడప్పుడు తమ యింటికివచ్చి పొమ్మన్నారు. శశికూడ కాలేజీలో కలుసుకొన్నప్పుడు పలకరిస్తూ ఉండేది. తరువాత ఆదివారంకూడ తను శశి వాళ్ళయింటికి వెళ్ళాడు. శశి తను, కాలేజి విషయాలతో ప్రారంభించి, నాటకాలు సినిమాలు సంఘ సంస్కరణలు, నాటి రాజకీయ విషయాలు మొదలైన అనేక విషయాలను మాట్లాడుకోవటంతో టైము ఎంత గడిచిందో గూడ తెలియలేదు. ఇంటి ఆయన ఆదరమైన పిలుపుతో తనుకూడ కాదనలేక అప్పటునే భోజనం చేయవలసివచ్చింది. వారి సంభాషణమధ్యలో ఉషకూడ వచ్చికూర్చుంది. ఆమెకూడ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ ముగ్ధలాగ కూర్చొంది. అక్కడక్కడ మాట్లాడిన, ఉష సమయానుకూలంగాను చాల సరళంగాను మాట్లాడింది శశి వాళ్ల కుటుంబంతో రాను రాను తనకు పరిచయం అధికమైంది ఒకనాడు మాటల్లో తను ఉషను గురించి అడగవలసి వచ్చింది. ఉష విషయం అప్పుడు తనకు తెలిసింది. మెట్రిక్ ప్యాసయిన తరువాత ఆమెను ఒక లెక్చరరుకు యిచ్చి వైభవంగా పెళ్ళి చేసారని తరువాత ఉష చదువుకు స్వస్తిచెప్పి సంసార జీవితంలో అడుగుపెట్టిందని, అన్యోన్యంగా ఉండే ఆ దంపతులను విధాత తీరని ద్రోహం చేసాడని, ఉష భర్త కాలేజినుంచి సైకిల్ మీద వస్తూ యుండగా లారీ ఢీకొని ఆ ప్రమాదంలో అతడు మరణించాడని. అందువల్ల ఉష పుట్టింట్లోనె ఉంటోందని. ఉష మీద ఏదో మితమైన జాలి కలిగింది తనకు. ఉషయొక్క సుకుమార సౌందర్యము కళ్ళముందు మెరసింది. మాటలలోని మంచితనం చూపులలోని చల్లదనం తనకు జ్ఞప్తికి వచ్చాయి. అందువల్ల ఉష జీవితం అడివిని కాచిన వెన్నెల యని, శశి చెప్పింది. "బాల్య వివాహాలు పనికిరావని వితంతు వివాహములు స్త్రీ పునర్వివాహములు శాస్త్ర సమ్మతములని వితంతువులని వారి జీవిత తంత్రులను తెంపుట మానవత్వమునకు విరుద్ధమని భారతీయ సనాతన ఆచారములను ఖండించి, వీరేశలింగం పంతులుగారు రాజా రామమోహనరాయలు, గురజాడవంటి సంఘ సంస్కర్తలు మానవజన్మ ఎత్తిన భగవత్స్వరూపులని వారి ఆదర్శాలు, అభిప్రాయాలు శిరసావహించవలెనని, ఆనాడె భారత జాతీయత పెంపొంది, మానవత్వములోని మహత్వము వెల్లడికాగలదని భారతస్త్రీలు నిరంతర బాధా శృంఖలములనుండి విముక్తి పొంది నూతన జీవిత అధ్యాయములలో ప్రవేశించి సుఖశాంతులతో కాలము గడపగలరని అనర్గళముగ ఉపన్యసించి అంతర్ కళాశాలా వక్తృత్వ పోటీలలో తాను వెండి కప్పును అందుకొన్నాడు.' ఆ మాటలు, భావాలు బహుమానంకోసం చెప్పినవి కావు. హృదయానికి హత్తుకొన్న భావాలకు రూపకల్పన చేసి బహుమతి సంపాదించుకొన్నాడు. ఈనాడు ఆ భావాలకు క్రియా కల్పన కావించి ఒక జీవితాన్ని మెరుగులు దిద్దాలి అని నిశ్చయించుకొన్నాడు. ఆనాటికి తన హాస్టలుకు వెళ్ళి యీ విషయాన్ని పునరాలోచించాడు. స్థిర సంకల్పమును, స్థిత ప్రజ్ఞను, ఆదర్శజీవి కావలెనుకొన్న తనకు దైవమునందు సంపూర్ణ విశ్వాసముంది, మరునాడు శశి వాళ్ళింటికి వెళ్ళాడు. ఉష విషయాన్ని గురించి ఆమె తల్లితండ్రులు మాట్లాడుకొంటున్న విషయాలు అస్పష్టంగా వినబడ్డాయి. ఉష ఆమె తల్లి తండ్రులకు తీరని మనోవ్యథ యని అప్పుడు అర్థంచేసికొన్నాడు. ప్రక్క గదిలోనె ఉష ఆంధ్రపత్రిక చదువుకొంటోంది. శశి దొడ్లో స్నానం చేస్తోందని ఉష చెప్పింది. శశి తండ్రిగారుకూడ తనను చూచి లోపలికొచ్చారు. మాటలవరసలో నేటి హిందూ సమాజంలో ఉన్న దురాచారాల ప్రసక్తి వచ్చింది. వారు మాట్లాడుతూవుండగా శశికూడ వచ్చింది. తను పూర్వాచారములకు వ్యతిరేకుడనియు, నేటి సంఘ సంస్కర్తలే తనకు ఆదర్శప్రాయులనియు ఆ విషయమును గురించి మాట్లాడుటలోనె తనకు ప్రథమ బహుమతి లభించెననియు శశి తన తండ్రికి చెప్పింది ఈమాటలనువిన్న ఉష అక్కడనుంచి వెళ్ళిపోయింది. శశి తండ్రిగారు ఒక సారి తన ముఖంవంక పరకాయించి చూచి భారత జాతీయతా పురోగమనానికి, మానవత్వపు విలువలను మనుష్యులు గుర్తించటానికి, సాంఘిక అభ్యుదయానికి, సమాజ వికాసానికి తనవంటివారు నేటికి ఒకరిద్దరు చాలన్నారు. ఆనాడు తన విద్యకు సరియైన నిర్వచనం గ్రహించానని ఆనందపడ్డాడు. తరువాత ఉషను వివాహమాడుటకు ఎట్టి అభ్యంతరము తెలియపరచలేకపోవటం జరిగింది. ఆనాటి ఆ వృద్ధదంపతుల ఆనందానికి హద్దులేదు. బ్రతుకు భారంగా, జీవితంమీద నిరాశకల్గిన జీవిస్తున్న ఉష అనుకోకుండా తనకు తటస్థించిన అదృష్టానికి వేయి దేవుళ్లకు మొక్కుకుంది. గత ఏడాదిగా సంఘంలో తనకున్న స్థానం తల్చుకొని కుమిలి ఏడ్చింది. హిందూ సమాజంలో, వితంతుస్త్రీకి ఉన్నంత నీచస్థితి, పశుపక్ష్యాదులకు కూడ లేదు. అది పల్లెటూర్లలో ఐతె అంతేలేదు. విశాఖపట్టణంలాంటి నగరంలోనైనా కొంతవరకు తప్పలేదు- తను వాళ్లింటికి తరచు వెళ్తూ ఉండేవాడు. కొన్ని సార్లు అక్కడనె భోజనం చేస్తూ ఉండేవాడు సరదాగా కబుర్లు చెప్పుకుంటూ కేరమ్సు ఆడుకుంటూ కాలం గడిపారు. —— "తను యం. యస్. సి. ఫస్టుక్లాసులో ప్యాసు అయినాడు. విజయవాడ కాలేజీలో లెక్చరరుగా ఉద్యోగంలో చేరాడు. కనుక ఉషను వివాహం చేసుకోవాలి. దానికోసం ఆమె తల్లి తండ్రులు ఎదురుచూస్తున్నారు. వీలైతే ఒక సారి వాళ్లను చూచేటందుకోసం తనను రమ్మనమని శశి ఉత్తరం వ్రాసింది."

మూడు ఉత్తరాలను మడిచి జేబులో పెట్టుకొని [illegible] చేతులలో [illegible] ముఖాన్ని కడుక్కొని బట్టలు మార్చుకొని రైల్వే స్టేషను వైపు సికారు బయల్దేరాడు. సాయంత్రం ఆరుగంటలకు [illegible] విజయవాడ ప్రయాణమంతా [illegible]

లైట్ల కాంతితో నూతన వధువువలె ప్రకాశిస్తోంది. గవర్నరు పేట సెంటరులోనికి వచ్చి మోడరన్ కేఫ్‌లోనికి పోయి కాఫీతాగి బయట పడ్డాడు శేఖర్ లక్ష్మీటాకీసు సెంటరు దాటి గాంధీనగరం మీదుగా స్టేషనుకు చేరుకున్నాడు. ఆంధ్ర దేశానికి రైల్వే కూడలి అవటంచేత కలకత్తా, హైదరాబాదు, ఢిల్లీ, గుంతకల్లుపోయే అనేక రైళ్లు ప్లాటు ఫారాల మీద ఆగివున్నాయి. ఆ రైళ్ళల్లో ప్రయాణం చేసే వివిధజాతుల ప్రజలు, ప్లాటుఫారంమీద బిళ్లీ, సోడా, పేపర్లు అమ్మేవాళ్ళ కేకలు, కాఫీ టీలకోసం హడావుడిగా టీ స్టాల్సు దగ్గరకు పరుగెత్తే ప్రయాణీకులు, టైము అవగానే కదలలేక, నిండు చూలాలిలాగ భారంగా స్టేషనును వదలిపెట్టేరైళ్లు మనస్సుకు కొంత ఆహ్లాదాన్ని కలిగించాయి. మెల్లిగా శేఖర్ కూడా స్టేషనువదలిపెట్టి, సరాసరి హోటలుకు పోయి భోజనంచేసి గదికి చేరుకున్నాడు. ఆలోచించి చివరకు ఒక నిర్ణయానికొచ్చాడు. తల్లికి ఒక జాబువ్రాసి శశికికూడా యింకొక ఉత్తరం వ్రాసి కాలేజీకి సెలవుపెట్టి, అసలు ఈ మామయ్య ఎవరు అన్న సంగతి నిర్ధారణచేసికొనేందుకు కాకినాడ, జనతాకు ప్రయాణమైనాడు, జనత 2 గంటలులేటు కావటంతో కాకినాడ ఉదయం 10 గంటలకు చేరుకున్నాడు. ఉత్తరంలో వ్రాసిన అడ్రసు ప్రకారం యిల్లు చేరుకున్నాడు.

శేఖర్‌ని చిన్నతనంలో చూచిన రామారావుగారు గుర్తుపట్టి లోపలికి తీసికెళ్ళి భార్యకు కూతురు కమలకు చెప్పారు. ఆమెకూడ ఎంతో ఆదరంగా శేఖర్‌ను కుశలప్రశ్నలు వేసింది. దానికి ఏవో తగిన సమాధానాలు చెప్పాడు. శేఖర్ స్నానంచేసి, తరువాత భోజనాలకు కూర్చొన్నారు రామారావుగారు శేఖర్. ఆ సమయంలో శేఖర్ పంచితినాన్న తెలీని చేటన్న పొగిడారు రామారావుగారు కి వేళ టైమవటంవల్ల రామారావుగారు ఆఫీసుకు వెళ్లారు. కమల కాలేజీకి వెళ్ళింది. శేఖర్ రాత్రి ప్రయాణంలో నిద్రలేని కారణంగా పడుకొన్నాడు. తనను ఎందుకు రమ్మన్నది అర్థంకాలేదు గాని రామారావుగారి తాలూకు తన తల్లి తాతా సహోదరులని తెలిసింది. తరువాత చాలాసేపటికి చిన్నతనంలో తన తండ్రి బ్రతికి ఉన్నప్పుడు ఒకసారి రామారావుగారు తన యింటికి వచ్చారని తల్లిచెప్పిన సంగతి జ్ఞప్తికి వచ్చింది. కాని ఈ మధ్య కాలంలో ఉత్తర ప్రత్యుత్తరాలు లేవు. రాకపోకలు అసలేలేవు. ఈ ఆకస్మిక ఉత్తరం తప్ప. నిద్ర లేచేటప్పటికి 4 గంటలైంది. ఆలోచిస్తూ ఎప్పుడు నిద్రపోయాడో గుర్తు లేదు. లేచేసరికి అత్తయ్య కాఫీ ఫలహారం యిచ్చింది. స్నానంచేసి వచ్చి వాటిని తీసికొని కాకినాడ వూరు చూద్దామని బయలుదేరాడు శేఖర్.

విశాలమైన తారురోడ్లతో కాకినాడ అందంగా ఉంటుంది. అది నగరం కాకపోయినా పురాతన పట్టణం. తాను యిదివరకెన్నడూ చూడలేదు. కనుక గాంధీపార్కుకుపోయి, అక్కడనుండి సినిమాహాలు రోడ్డుకు వచ్చాడు. ఊళ్లోవున్న సినిమాహాలు అన్నీ ఒకే రోడ్డు మీద దగ్గర దగ్గరగా ఉండటం కాకినాడ ప్రత్యేకత. వాటి నన్నిటిని చూచి యింటికి చేరుకున్నాడు శేఖర్. రాత్రి అందరు భోజనాలకు కూర్చున్నారు. విజయవాడలో, భోజనం చేయటం, ఒంటరిగా జీవించటం శేఖర్‌వంటి వారికి కష్టమంటూ రామారావుగారే ప్రారంభించారు. ఏ వయసుకామచ్చటని, చెప్పి శేఖర్ వివాహప్రసక్తి తెచ్చారు. శేఖర్ మౌనంగా ఊరుకొన్నాడు. తరువాత ఈనాటి కాలేజి విద్యార్థులు, వారి భావాలు, వారు వేదికలమీద యిచ్చే ఉపన్యాసాలు, వారి భావాలను, ఆదర్శాలను జీవితంలో పాటిస్తే లోకం కోడైకూస్తుందని ఏమేమో చెప్పారు. సాహిత్య జగత్తుకు సాంఘిక జగత్తుకు సంబంధం లేదన్నారు, యింకా ఏదో మాట్లాడారు. ఆ రాత్రికి అందరు నిద్రపోయారు.

శేఖర్ కమలతో గాని, కమల శేఖర్‌తో గాని మాట్లాడుకొనే అవసరం రాలేదు, అవకాశం కల్గలేదు. మరునాడు ఉదయం కాఫీ త్రాగుతూ రామారావుగారే మొదలుపెట్టి 'కమల' తనకు ఒక్కతే కూతురని, కాకినాడ కాలేజిలో పి. యు. సి. చదువుతోందని ఆమె నిచ్చి శేఖర్‌కు వివాహం చేయటం, తన అభిమతమని, ఆ ఆస్తినంతయు వారికే యిస్తానని, అదిగాక వారి బంధుత్వం దగ్గరవుతుందని పూర్తిచేశారు. కమల అందాలరాణి కాకపోయిన చామనచాయరంగు సన్నగా పొడుగ్గా ఉండే విగ్రహం, కోలముఖం, అనునయంగా ఉండేకళ్లు, నవ్వితే సొట్టపడే బుగ్గలు, అనాకారిమాత్రం కాదని స్పష్టం చేస్తాయి- ఏమైనా తను ఆదర్శవాది. ఆశావాది ఉషను చేపట్టాలి ఆమె జీవితానికి వెలుగును చూపించాలి దానివల్ల తను ఆనందించాలి. అందువల్ల తన లక్ష్యం, ఉష విషయం, ఉన్నదున్నట్లు చెప్పాడు శేఖర్.

రామారావుగారు మండిపడ్డారు, సనాతన బ్రాహ్మణ కుటుంబంలోపుట్టి హైందవ ధర్మాన్ని ధిక్కరిస్తే సర్వనాశనమౌతారన్నారు కులంలోంచి బంధువులలోంచి వెలివేస్తారన్నారు. విద్యావంతుడైన శేఖర్‌ని విద్యాహీనుడని తల్లికి తీరని ద్రోహం చేస్తున్నాడని నిందించారు. అతనివలన వంశ మర్యాద కులగౌరవం నాశనమైనాయి అన్నారు. కమలను చేసికొనమని బ్రతిమిలాడారు. తన తల్లికి చెప్పి ఆమెచేత, ఉష సంబంధం, కాకుండా చేస్తానని భయపెట్టారు. విజయవాడ కాలేజి ప్రిన్సిపాలు తనకు స్నేహితుడని, ఆయనతో చెప్పి ఉద్యోగం తీయించివేస్తానని బెదరించారు- ఫలితం శూన్యం- అనుకోకుండా జరిజరిగిన సంఘటనకు శేఖర్ విభ్రాంతుడయ్యాడు కొద్దిపాటి చనువుతో, రామారావుగారు మాట్లాడిన మాటలకు, శేఖర్, ఆయన సంస్కృతిలేనివాడని. స్వార్థం కరుడుకట్టిన మనిషని నిర్ణయించుకొని, సరాసరి కాకినాడనుండి విజయవాడ చేరుకున్నాడు. కాలేజికి పెట్టిన సెలవు గడువు పూర్తికాలేదు కనుక తల్లిని చూద్దామని వెళ్ళాడు. యిప్పుడు రానని వ్రాసిన కొడుకును హఠాత్తుగా గుమ్మంలో చూడటంతోనే ఆతని తల్లి అమితంగా ఆనందించింది స్నానం, భోజనం వగైరాలు పూర్తిచేసుకొని రామారావుగారి వుత్తరం సంగతి తన కాకినాడ వెళ్ళటం సంగతి అక్కడ జరిగిన సంగతులుకూడ తల్లికి చెప్పి, 'ఉష' విషయంకూడ వున్నదున్నట్లు చెప్పాడు. కొడుకు శ్రేయస్సునే కాంక్షించే తల్లి అతని మనస్సుకు సరిపోయె సమాధానం చెప్పింది. దాని ఫలితంగా ఉషతో వివాహానికి ఏర్పాట్లు చెయ్యవలసినదని టెలిగ్రాము యిచ్చాడు శేఖర్. టెలిగ్రామును అందుకొన్న ఉష తన కళ్ళను తానే నమ్మలేకపోయింది.

(తరువాయి 26 వ పేజీ)

## ఆదర్శ జీవి

(22 వ పేజీ తరువాయి)

పెళ్ళి పందిట్లో, పచ్చని తోరణాలలో, భాజా భజంత్రీల సందడిలో విద్యుద్దీపాల వెలుతురులో ఉషలోని ఉషస్సు వ్యక్తమైంది. సాధ్గోచితంగా శాస్త్రోక్తంగా, విప్రుల వేద ఘోషలో ఉష మెడలో మాంగల్యాన్ని కట్టాడు శేఖర్ విశ్వవిద్యాలయాధికారులు, తన తోడిమిత్రులు విజయవాడ కళాశాలలోని సహాధ్యాయులు ఆ శుభ సమయంలో అభినందించారు. ఆదర్శప్రాయుడని, అభిమాన ధనుడని సంస్కృతీపరుడని శ్లాఘించారు. వీరేశలింగంగారి ఆనందభాష్పాలు పూల వర్ష రూపంలో శేఖర్ పై పడ్డాయి

ఉషతో సహా విజయవాడ చేరుకొన్నాడు కాలేజీకి వెళ్ళగానే అందుకొన్న టెక్కి నేపను ఆగ్రహంతో దిగ్భ్రాంతుడయ్యాడు, విద్యావంతుడైనప్పటికి స్వార్థపరుడైన తన మామలోని మాలిన్యాన్ని, చదువు లేకపోయిన సంస్కారంగల తన తల్లిలోని మమతను మమకారాన్ని గుర్తుకు తెచ్చుకొని ఆమెను మనస్సులోనే నమస్కరించాడు. ఇంటికివచ్చి గదిలో పడి వున్న కవరు చూచేటప్పటికి మరింత ఆశ్చర్యం కలిగింది. క్రాస్‌వర్డులో తనకు ఫస్టుపైజు 40 వేల రూపాయలకు చెక్కు. ఈ విషయాలన్నీ ఉషకుచెప్పి, త్రికరణశుద్ధిగా ఆత్మ విశ్వాసంతో చేసే ప్రతిపనికి దైవసహాయం వుంటుందని చెప్తూ ఉషను దగ్గరగా తీసుకొని ఆమె పెదవులను తనివితీర చుంబించాడు.

---

## ప్రకటన

బందరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు మేజిస్ట్రేటు కోర్టులో

Ep. 99/66 in OS. 163/54

Bet

Machilipatnam Municipality And D. H. R.

2 కటుకంశెట్టి రాజశేఖరరావు, 3 యీరా బాబూరావు 4 P. పుష్పాదేవి, 5 M Santha 6 Y. సరస్వతి

రెస్పాండెంటు J. D. R. S

యీ నెంబరు E. P. పై రెస్పాండెంట్లు J. D. R. S. కు డిక్రీ నోటీసులు సర్వు నిమిత్తం ది 26-5-66 కి వాయిదా గనుక ఆక్షేపణలు ప్రతివారు సదరు వాయిదాలోజు ఉదయం 10 గంటలకు పైకోర్టువారి యెదుట హాజరై ఆక్షేపణలు తెల్పుకోవలెను లేని యెడల Expartceగా తీర్మానించ బడును అని యిందు మూలముగా తెలియజేయడ మైనది.

K. Narayana Swamy

డిక్రీహోల్డరు అడ్వకేటు

---

## ప్రకటన

బందరు ప్రిన్సిపల్ మేజిస్ట్రేటు కోర్టులో

Sc. 611/1963 Ep. 124/1966

Between

గొంపిచర్ల మారుతిరామాచార్యులు D.H.R.

And

ఖమురున్నిసా - J. D. R.

J. R. D. తాలూకు దిగువ స్థిరాస్తి 20-6-1966 తేదీన పైకోర్టులో వేలం వేయ బడును.

కృష్ణా డి॥ బందరు సబ్‌రిజిస్ట్రారు వారి యిలాకా, చిలకలపూడి శివారు, మేకావాని పాలెం గ్రామములో యున్నటువంటిన్ని, J. D. R. యొక్క సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో యున్నటువంటిన్ని, యీ నెంబరు డిక్రీబాకీ క్రింద జప్తుఅయి, వేలం కావలసి నటువంటిన్ని J. D. R. తాలూకు స్థిరాస్తి వివరం-

(1) R.S. No. 56/3 రు య 2-64 ట్లు లో య 1-00 టు శేరీ మెరక భూమికి హద్దులు : తూర్పు మహమ్మద్ ఉస్మాన్ గారి భార్య ఖతిజాబీబీగారి భూమి, పడమర పర్లం రమణయ్యభూమి, ఉత్తరం ముత్యాల నరసింహారావు వగైరాల భూమి, దక్షిణం పర్లం రమణయ్యగారి భూమి, యీ హద్దుల మధ్యస్థమైయున్న య 1-00 ఒక యకరం శేరీ మెరక భూమి. షుమారు కిమ్మతు రు 100-00 సాయి 1 కి ను 1 కి షుమారు శిస్తు రు 25-00

I Volume 914 page No. 1793/1960 రుగా రిజిష్టరు అయిన క్రియదస్తావేజు.

I ది 10-1-1960 న. J. D. R. చేబ్రోలుపూరి సుబ్బారావు వగైరాలు రు1000 లు వ్రాసియిచ్చిన క్రియదస్తావేజు యీ ఆస్తియే జప్తు చేయడమైనది. యితర తగాయిదాలు లేవు.

(Sd) ది వి సత్యనారాయణాచార్యులు

Advocate for D. H. R.

---

## ప్రకటన

అవనిగడ్డ మునసబు మేజిస్ట్రేటు కోర్టులో

S. C. 49/66

Between

వేమూరి వెంకయ్య - వాది

and

చేతిపూడి కోటేశ్వరరావు

తండ్రి రామానుజ దాసు - ప్రతివాది

ప్రతివాదికి దావా సమను ముట్టనందున పబ్లికేషన్ నిమిత్తం ది. 6-6-66 తేదీకి వాయిదా ఆక్షేపణలున్న వాయిదానాడు ఉ॥ 10 గం॥ లగాయతు పైకోర్టువారికి మనవి చేసుకోవలెను. లేని యెడల పరోక్షమందు ఉత్తర్వులు కాబడును.

సింహాద్రి సత్యనారాయణరావు

వాది తరఫున అడ్వకేటు